శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## ఆత్మకూరు ఓటర్లకు ధన్యవాదాలు



**ఆత్మకూరు,మే14,ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల సందర్భంగా సోమవారం ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్న ప్రతి ఓటరుకు ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వైసిపి అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు సమిష్టిగా కష్టపడిన ప్రతి వైసిపి నాయకులు, కార్యకర్తలు, మేకపాటి అభిమానులకు, వైఎస్‌ఆర్‌సిపి సానుభూతి పరులకు పేరుపేరున కృతజ్ఞతలు తెలిపుతున్నామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంతరాలు, ఆటంకాలు రాకుండా ఎన్నికలు నిర్వహించిన అధికారులకు, పోలీస్ శాఖకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. 5సంవత్స రాల జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్రంలో జరిగిన సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందుకున్న లబ్ధిదారులు స్వచ్ఛందగా ముందుకు వచ్చి వైఎస్‌ఆర్‌సిపికి మద్ధతు పలికి దీవించినందుకు తన కుటుంబం ఎల్లవేళలా ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటామని ఆయన తెలిపారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, మే 14 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో మంగళ వారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూ జలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. అనంతరం స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఉభ యకర్తలుగా దామోదర్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్ర మంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

# స్ట్రాంగ్ రూమ్‌లకు చేరిన ఈవీఎంలు

### స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట బందోబస్తు





**నెల్లూరు అర్బన్, మే 14, ప్రభాతవార్త :** రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సాధారణ పరిశీలకుల సమక్షంలో ఈవియంలు, ఎన్నికల స్టాట్యూటరీ మెటీరియల్స్‌ను స్ట్రాంగ్ రూమ్స్‌లో పటిష్ట బందోబస్తు మధ్య మంగళవారం భద్రపరిచారు. సార్వత్రిక ఎన్నికలు 2024లో భాగంగా ఈ నెల 13న పోలింగ్ ప్రక్రియ ముగియడంతో నెల్లూరు పార్లమెంటు, 8 నియోజకవర్గాలకు సంబంధించిన ఈవిఎంలు, స్టాట్యూటరీ కవర్లుతో పోలింగ్ అధికారులు, సిబ్బంది ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేసిన రెసీప్షన్ సెంటర్‌కు చేరుకున్నారు. పోలింగ్ పూర్తి అయిన అనంతరం కోవూరు, నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవిఎంలు, పోలింగ్ మెటీరియల్‌ను కనుపర్తిపాడులోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలకు చేరుకోగా, ఆత్మకూరు, ఉదయగిరి, కావలి, కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఈవిఎంలు ప్రత్యేక కంటైనర్లతో ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలకు తరలించారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు, రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో సీల్ వేసి స్ట్రాంగ్ రూముల్లో పటిష్ట బందోబస్తు మధ్య భద్రపరిచారు. జిల్లా కలెక్టర్ సోమవారం రాత్రి నుండి మంగళవారం స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచే వరకు అక్కడే వుండి పర్యవేక్షించారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు రామ్ కుమార్ గౌతమ్, నితిన్ సింగ్ బదూరియా, కె. జ్యోతి, జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, కోవూరు, కందుకూరు, కావలి, ఆత్మకూరు, నెల్లూరు సిటీ, సేదుమాధవన్, విద్యాధరి, శీనానాయక్, మధులత, వికాస్, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు, ఎలక్షన్ మెటీరియల్ స్ట్రాంగ్ రూమ్స్‌లో భద్రపరిచి సీల్ చేసి, స్ట్రాంగ్ రూమ్స్‌లో విద్యుత్ సరఫరా కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సంజనా సిన్హా, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న, డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు మహాశయులకు ధన్యవాదాలు



**వింజమూరు,మే14,ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన ఓటరు మహాశయులకు, నాయకులకు, కార్యకర్తలకు ఉదయగిరి వైఎస్‌ఆర్‌సిపి నాయకులు మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ధన్యవాదా లు తెలిపారు. కర్తవ్య దీక్షతో బాధ్యతాయుతంగా ప్రజాస్వామ్య బద్ధంగా ఓటును వినియోగించుకునేందుకు ఓటర్లు ఎండను లెక్కచేయక దీక్షగా ఉండి ఓర్పు, సహనం పాటించినందుకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీకోసం , తన గెలుపుకోసం పనిచేస్తూ తనవెంట ఉండి ప్రోత్సహిస్తూ పార్టీ విజయానికి కృషి చేసిన ప్రతి వైసిపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ధన్యవాదాలు. జిల్లాలోనే ఉదయగిరి నియోజకవర్గంఅత్యధికంగా 83.64శాతం ఓటర్లు స్వచ్ఛందంగా , ప్రజాస్వామ్య బద్ధంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నా రని, సుదూర ప్రాంతాల నుండి ఓటర్లు వైఎస్‌ఆర్‌సిపి గడిచిన ఐదేళ్ళలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం మళ్ళీ కొనసాగాలనే లక్ష్యంతో పెద్ద ఎత్తున ఓటర్లు వచ్చి తమ ఓటు హక్కును వినియోగంచుకోవడం వైఎస్‌ఆర్‌సిపి విజయానికి సంకేతమన్నారు.

## కోవూరు నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు



**కోవూరు, మే 14 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గం లోని ఐదు మండలాలకు సంబంధించిన ప్రజలు ఎండను సైతం లెక్క చేయకుండా పెద్ద ఎత్తున తరలివచ్చి క్యూలైన్లలో బారులు తీరి గంటల తరబడి ఓపిగ్గా వేచి ఉండి ఓటు హక్కు వినియోగించుకున్నారని, ఇందుకు నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. మరలా చంద్రబాబు పాలన రావాలని లక్ష్యంతో తమ కుటుంబంపై ఉన్న ప్రత్యేకమైన నమ్మకంతో తమ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఎన్డీఏ కూటమిలోని బీజేపీ, తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు ఈ 40 రోజుల పాటు తమ వెంట ఉండి పూర్తిస్థాయిలో సహకరించారని, వారందరికీ కూడా ఈ సందర్భంగా వేమిరెడ్డి కటుంబం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

# సిబిఎస్‌ఈ ఫలితాల్లో నారాయణవిద్యార్థుల విజయం




**నెల్లూరు,మే14 ప్రభాతవార్త-విద్య :** సిబిఎస్‌ఈ పది, ఫ్లస్2 ఫలితాల్లో నగరంలోని స్థానిక నారాయణ విద్యాసంస్థల్లోని విద్యార్థులు విజయ దుంధుబి మెగించారు. గోమతి నారాయణ పాటశాలలోని భావిక చిన్ని 500 మార్కులకు గానూ 483 మార్కులు సాధించింది. శ్రీహాస్482మార్కులు సాధించారు. అలాగే సిబిఎస్‌ఈ హాస్టల్ విద్యార్థులు నిత్యానంద్ 480 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా స్థానిక పాఠశాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయన విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయబాస్కర్‌రెడ్డి మాట్లాడుతు తమ విద్యార్థులు 271మంది సిబిఎస్‌సి పరీక్షలకు హాజరు కాగా నూరు శాతం ఉతీర్ణత సాధించటం జరిగిందన్నారు. 400కు పైగా మారు ్కలకు 50శాతంమంది విదా ్యర్థులు సాదించటం గర్వకారణమన్నారు. అలాగే ఫ్లస్2 ఫలితాల్లో 73మంది హాజరు అయ్యారని, ఎంపిసి విభాగంలో గుమ్మడి నాగసాయి 460మార్కులు, షేక్ మల్లికా ఫరాహ్ 460 మార్కులు సాదించారన్నారు. బైపిసి విభాగంలో కోయగుర వెంకట సాత్విక్ 488మార్కులు, యనమల బ్రాహ్మని, సాయి చేతనరెడ్డిలు 480 మార్కులు సాధించటం జరిగిందన్నారు. ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషిచేసిన అధ్యాపకులకు , విద్యారు ్థలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విదా ్యర్థులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం రవివర్మ, శ్రీనివాసులురెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ సుధీర్, డీన్ నారాయణరావు, ఎజిఎం మధురెడ్డి, జెకెరాయుడు, వర్ధిని, శ్రీనివాసులు, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## కావలి నియోజకవర్గంలోని మండలాల పోలింగ్ శాతం ఇదే
## నియోజకవర్గ పోలింగ్ శాతం 83.3

**కావలి, మే 14 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గంలోని మండలాల వారీగా పోలింగ్ శాతాన్ని అధికారులు ప్రకటించారు. సోమవారం జరిగిన ఎన్నికలకు సంబంధించి మండలాల వారీగా పోలింగ్ వివరాలు ఇలావున్నాయి. కావలి అర్బన్‌లో 83 వేల 239 ఓట్లకు గాను 63 వేల 478 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. అర్బన్‌లో 76.26 శాతం ఓట్లు పోలయ్యాయి. రూరల్ మండలంలో 43 వేల 28 ఓట్లకు గాను 38,695 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. దీంతో 89.93 అత్యధిక శాతం నమోదైంది. బోగోలు మండలంలో 39 వేల 237 ఓటర్లకు గాను 33 వేల 7 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 84.12 శాతం ఓట్లు వేశారు.దగదర్తి మండలంలో 30 వేల 411 మందికి గాను 27 వేల 69 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.దీంతో ఈ మండలంలో 89.01 శాతం ఓట్లు పోలయ్యాయి. అలాగే అల్లూరు మండలంలో 42 వేల 638 మంది ఓటర్లకు గాను 35 వేల 817 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. దీంతో ఈ మండలంలో 84 శాతం ఓట్లు వినియోగించుకున్నట్లయింది. కావలి నియోజకవర్గంలో 83.03 శాతం ఓట్లు నమోదయ్యాయి. గతంకన్నా ఎక్కువ శాతం మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవడం విశేషం.

# ఎపిఆర్‌జెసి ఫలితాల్లో సత్తా చాటిన శ్రీనేతాజీ విద్యార్థులు





**నెల్లూరు,మే14 ప్రభాతవార్త-విద్య :** ఏపిఆర్‌జెసి ఫలితాల్లో నగరంలోని స్థానిక విజయమహాల్‌గేట్ సెంటర్‌లోని శ్రీనేతాజీ ఎంఎస్‌ఆర్ పైలెట్ హైస్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచి సత్తా చాటారు. గత నెల 25న జరిగిన గరుకుల ప్రవేశాల్లో నేతాజీ విద్యార్థులు షేక్ .సాయి కిరణ్ 79వ ర్యాంకు, కే.నరసింహచణిక్య 358వ ర్యాంకు, యు.వెంకటదిలీప్ 607, బి.ఉమేష్ చంద్ర 636,పి.వికాస్802 ర్యాంకులు సాధించి అర్హత సాధించారు.ఈ సందర్భంగా నేతాజీ విద్యాసంస్థల అధినేత నేతాజీ సుబ్బారెడ్డి మాట్లాడుతు తమ విద్యార్థులు గురుకుల ప్రవేశాల్లో సత్తా చాటటం గర్వకారణమన్నారు. ఇందుకోసం నిరంతరం కష్టపడిన విద్యార్థులు, అధ్యాపకులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించిన తమ విద్యార్థులు భవిష్యత్‌లో కూడా మంచి విజయాలు సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిని ్సపాల్, తదితరులు పాల్గొన్నారు.

## జొన్నవాడ కామాక్షితాయి బ్రహ్మోత్సవాల వేలంపాటలు



**బుచ్చి మే 14 ప్రభాతవార్త :** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో 2024 మేలో జరుగనున్న బ్రహ్మోత్సవాలకు సంబందించి భక్తుల సౌకర్యార్థం వివిధ ఏర్పాట్లు చేయడం విషయమై దేవస్థాన కమీషనర్ కార్యనిర్వహణాధికారి సమక్షంలో సీల్ టెంటర్లు నిర్వహించారు. ఇందులో భాగంగా డ్రామా స్టేజి నిర్మించుటకు,కళ్యాణ్ స్టేజి క్లాత్ పందిరి ఏర్పాటుగాను డి బాలాజిసింగ్ బుచ్చిరెడ్డిపాళశ్రీం వారు 64999,బారికేడ్స్‌కు ఎస్ నవీన్ జొన్నవాడవారు 13800 ప్రాకార మండపం చుట్టు క్లాట్ పందిర బిట్టు ఒకటికి వినాయక హైలెట్స్ అండ్ లైటింగ్ దువ్వూరు వారు 288,షామియానాలు వంటపాత్రలు హైరర్స్ సరఫరాకి గాను కె మల్లికార్జున జొన్నవాడ వారు 18499, విద్యుత్ దీపాలంకరణకు గాను వినాయక హైలెట్స్ అండ్ లైటింగ్ దువ్వూరు వారు 274500,పోటోలు వీడియోలు తీయుటకు గాను డి హరిప్రసాద్ కాగులపాడు వారు 70000 తక్కువ టెండర్ కోట్ చేసిన్నారు. రంగులు సున్నం వేయుట ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం టెండర్లు వాయిదా వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీల్డ్ టెండర్‌లో దేవస్థాన సిబ్బంది టెండర్ దారులు పాల్గోన్నారు.

# మెడికవర్‌లో విజయవంతంగా అరుదైన శస్త్రచికిత్స




**నెల్లూరు మే 14, ప్రభాతవార్త-వైద్యం :** ఊపిరితిత్తుల్లో (లంగ్స్) యాబ్సెసిస్, హైడ్రోటిక్‌సిస్ట్ ఏర్పడి చీము కారుతూ తమ ఆసుపత్రికి వచ్చిన ఓ మహిళా రోగికి అత్యంత అరుదైన శస్త్రచికిత్స చేసి ఆమె ప్రాణాలను కాపాడామని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఇంటర్నెల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ కాటంరెడ్డి కౌశిక్‌రెడ్డి, హెడ్ ఆఫ్ ది క్రిటికల్ కేర్ డిపార్ట్‌మెంట్ డాక్టర్ రాజేష్‌రెడ్డిలు తెలిపారు. మంగళవారం నగరంలోని మెడికవర్ ఆసుపత్రిలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆ ఆసుపత్రి వైద్యులు వివరాలను వెల్లడించారు. నగరానికి చెందిన 26 ఏళ్ళ సుభాషిణి తమ తల్లి విజయలక్ష్మితో కలిసి ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ గత వారంలో తమ ఆసుపత్రి కి వచ్చిందని చెప్పారు. తాము అన్ని రకాల పరీక్షలు చేయగా, ఊపిరితిత్తుల్లో గడ్డ ఏర్పడి చీము పట్టి ఆసుపత్రికి వచ్చిందని వారు వెల్లడించారు. సాధారణంగా ఇలాంటి అరుదైన రోగులకు సంబంధించి చెన్నై, హైదరాబాద్ లాంటి మెట్రో నగరాల్లోని కార్పొరేట్ ఆసుపత్రులకు వైద్యులు రోగులను పంపిస్తుంటారని అన్నారు. అయితే ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకున్న తాము రిస్క్‌ను రోగి తల్లిదండ్రులకు వివరించామని తెలియచేశారు. వారి సమ్మతితో విజయవంతంగా శస్త్రచికిత్స చేసి రోగి ప్రాణాలను కాపాడామని వారు పేర్కొన్నారు. తమ ఆసుప్రతిలో ఉన్న అత్యంత అధునాతనమైన ల్యాబ్, థియేటర్, పరికరాల వల్లనే తాము ఇలాంటి రోగులకు వైద్యం అందించగలుగుతున్నామని అన్నారు. రోగి సుభాషిణి తన ప్రాణాలను కాపాడిన వైద్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియచేసింది.

## శ్రీ ప్రసన్నుడిని దర్శించుకున్న బీద రవిచంద్ర



**బిట్రగుంట, మే 14 ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీ స్వామి వారికి, అమ్మవార్లకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాత ఆయన దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించుకోవడం చర్చనీయాంశమైంది. ఈ ఏడాది మార్చిలో జరిగిన బ్రహ్మోత్సవాలలో ఏట ఆనవాయితీగా బీద రవిచంద్ర ఉత్సవాలకు హాజరుకావాల్సి వుండగా సార్వత్రిక ఎన్నికల కార్యక్రమాలలో నిమగ్నమై తీరికలేకుండా వుండటంతో ఎన్నికలు ముగిసిన తర్వాత ఎన్డీఎ కూటమికి సానుకూల పరిస్థితులు వస్తున్నాయన్న సంకేతాలు రావడంతో ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆయన వెంట మండల పార్టీ కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు వున్నారు.

## ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు:ఆదాల



**నెల్లూరు రూరల్,మే 14,ప్రభాతవార్త :** మాకు సహకరించి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలురెండు నెలలగా ఆరుగాలం సమిష్టిగా కష్టపడిన ప్రతి వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు, శ్రేయోబి. లాషులకు, స్నేహితులకు, సానుభూతిపరులకు పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేసు_న్నానని రూరల్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలతో పాటు, నెల్లూరు నగరంలోని 26 డివిజన్ల ప్రజలకు 5 సంవత్సరాల పాటు రాష్ట్రంలో జరిగిన సంక్షేమం ,అభివృద్ధి పాలనకు స్వచ్ఛందంగా మద్దత్తు పలికి ఓటు వేసినందుకు వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నానని రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## వేమిరెడ్డిని అభినందించిన మాజీ ఎమ్మెల్యే వంటేరు



**కావలి, మే 14 ప్రభాతవార్త :** టిడిపి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్ది వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి అభినందనలు తెలిపారు. మంగళవారం నెల్లూరుకు వెళ్లి ఆయన వేమిరెడ్డిని కలిశారు. దాదాపు 2 లక్షలు పైచిలుకు మెజార్టీతో వేమిరెడ్డి విజయం సాధిస్తు న్నారని వంటేరు తెలిపారు. శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లాకు వేమిరెడ్డి ఎంపి కావడం వల్ల ఎంతో అభివృద్ధి జరుగుతు ందన్నారు. ఓ మంచి వ్యక్తిని ఎన్నుకున్నామన్న తృప్తి ప్రజలకు కలుగుతుందన్నారు.

## తనకు ఒక్క అవకాశం కల్పించి ఎమ్మెల్యేగా గెలిపిస్తున్న ఓటర్లకు రుణపడి ఉంటా



**కావలి, మే 14 ప్రభాతవార్త :** ఒక్క అవకాశం కల్పించి ఎమ్మెల్యేగా గెలిపించాలని తాను చేసిన విజ్ఞప్తికి ఓటర్లు అత్యధికంగా పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నారని, తన విజయం నల్లేరు మీద నడక లాంటిదని కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్ది దగుమాటి వెంకట కృష్ణారెడ్డి (కావ్య కృష్ణారెడ్డి) తెలిపారు. ఉదయాన్నే మహిళలు, యువకులు, దివ్యాంగులు పెద్దసంఖ్యలో తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారని ఇది టిడిపి విజయానికి సంకేతమన్నారు. మళ్లీ సాయంత్రం నుంచి ఓటర్లు బారులుగా నిలబడి ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. గతంకన్నా ఈసారి ఎక్కువ శాతం ఓట్లు పడటం టిడిపి విజయానికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఓటర్లు ఈసారి కసిగా వచ్చి ఓటును వినియోగించుకున్నారన్నారు. కావలిలో టిడిపి జెండా ఎగరడం ఖాయమని కావ్య తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో ఎన్డీఎ కూటమి నాయకులు, కార్యకర్తలు విజయానికి కృషి చేశారని వారందరికి చేతులెత్తి నమస్కరిస్తున్నానన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు



**వింజమూరు,మే14,ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గంలో సోమవారం జరిగిన ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు ఎండలను సైతం లెక్కచేయక పెద్ద ఎత్తున తరలి వచ్చి క్యూలో నిలబడి ఎంతో సమయం వేచిఉండి ఉదయగిరి అభివృద్ధి చెందాలి-అరాచకపు పాలన పోవాలనే ఒకే ఒక్క లక్ష్యంతో తనపై నమ్మకంతో ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుతున్నానని కాకర్ల సురేష్ తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలో గడిచిన దశాబ్ద కాలంలో లేని విధంగా ఈ ఏడాది జరగడం తెలుగుదేశం పార్టీకి శుభ సూచకరమన్నారు. రాష్ట్రంలోని అరాచకపు పాలనకు ముగింపు పలికి ప్రజా స్వామ్య పాలన ను తెచ్చుకోవాలనే కసితో పోలింగ్ కేంద్రాలకు ప్రతి ఓటరు వచ్చి ఓటు వేసిన విధానం సుస్పష్టంగా తెలుస్తుందని సురేష్ పేర్కొన్నారు. వందల , వేల కిలోమీటర్ల దూరం నుంచి ప్రజలు ఆర్థిక భారాన్ని, ఎండవేడిమిని, ప్రయాణ కష్టాన్ని ఓర్చుకొని రాష్ట్ర భవిష్యత్తుకోసం తమ తమ స్వగ్రామాలకు వచ్చి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశంపార్టీ అధికారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ఈసందర్భంగా నియోజకవర్గంలోని తెలుగుదేశంపార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు.

## నగరంలో వెస్ట్‌సైడ్ ను ప్రారంబించిన టాటా

**నెల్లూరు,మే14 ప్రభాతవార్త-విద్య :** ప్రముఖ వ్యాపార సంస్థ టాటాలో భాగమైన వెస్ట్‌సైడ్ వారి 234వ షోరూంను నెలూరు నగరంలో ప్రారంబించింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతు ఫ్యాషన్ ఔత్సాహికులకోసం వారి సౌందర్యాన్ని మరింత పెంపొందించేందుకు తమ నూతన షోరూంను నగరంలో ప్రారంబించటం సంతోషంగా ఉందన్నారు. 26462 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన సువిశాల ప్రాంగణంలో దీనిని ఏర్పాటుచేశామన్నారు. నూతన దుస్తులు, సౌందర్య సాధనాలు, ఉపకరణాలు, పాదరక్షలు, అన్నీ అందుబాటులో ఉంటాయన్నారు. విభిన బ్రాండ్స్ కలిగిన అన్నీ వస్తులు తమ షోరూంలో ఒకే దగ్గర ఉంటాయన్నారు. సరి కొత్త ఫ్యాషన్స్‌ను యువతకు పరిచటం చేయనున్నామని పేర్కొన్నారు. వెస్ట్‌స్టైల్ క్లబ్ సభ్యత్వంతో మీ షాపింగ్ అనుభవాన్ని మరింతగా పెంచుకోవచ్చున్నారు. మరిన్ని వివరాలకు ఆన్‌లైన్‌లో పరిశీలించవచ్చుని తమను జిల్లా వాసులు ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వెలవెలబోతున్న పోలింగ్ కేంద్రాలు




**కోవూరు, మే 14 ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాలలు, కమ్యూనిటీ హాల్‌లు సోమవారం ఓటర్లతో కలకలలాడాయి. మంగళవారం ఓటింగ్ నిర్వహించిన ఈ పోలింగ్ కేంద్రాలు నిర్మానుష్యంగా ఎవరూ లేకుండా ఉండడం గమనార్హం.

## కావలి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి కృతజ్ఞతలు



కావలి, మే 14 ప్రభాతవార్త : ఎండను సైతం లెక్కచేయకుండా కావలి నియోజకవర్గంలోని ఓటర్లు ఎంతో ఉత్సాహంతో ఓటు హక్కు వినియోగించుకోవడం పట్ల కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళలు, వృద్దులు, దివ్యాంగులు, యువకులు ఎక్కువగా ఓటు హక్కు వినియోగించుకోవడం ఎంతో శుభపరిణామమన్నారు. తనను ఈసారి ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తున్న ఓటర్లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కొమ్మలపూడిలో పోలీసు విజిట్

**మనుబోలు, మే 14, ప్రభాతవార్త :** మండలంలోని కొమ్మలపూడి గ్రామంలో మంగళవారం పోలీసు విజిట్ ఏర్పాటు చేశారు. సోమవారం ఎలక్షన్స్ జరుగుతున్న సమయంలో క్యూలైన్లో డబ్బులు పంపిణీ చేస్తున్నారని గొడవ చెలరేగింది. దీంతో టీడీపీ, వైకాపా వర్గీయులు ఘర్షణలకు దిగారు. వెంటనే ఎస్సై అజయ్‌కుమార్ రంగంలోకి దిగి రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలకు హెచ్చరికలు చేసి గుంపులను చెదరగొట్టారు. ఫలితంగా ఎన్నికల రోజు కొమ్మలపూడిలో రెండు వర్గాల మధ్య ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి బయలుదేరారు. తమపై ఎక్కడ దాడి చేస్తారని వైకాపా వర్గీయులు గుంపులుగా చేరడంతో మళ్ళీ కొమ్మలపూడిలో ఘర్షణ వాతావరణం జరుగుతుందని పోలీసులకు సమాచారం అందింది. వెంటనే సీఐ రాంబాబు, ఎస్సై అజయ్‌కుమార్ కొమ్మలపూడి చేరుకుని ఇరు వర్గాల నాయకులు, కార్యకర్తలకు హెచ్చరికలు చేశారు. టీడీపీ, వైకాపా వర్గీయులు వేర్వేరుగా పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారు. ఇద్దరికి ఎస్సై వార్నింగ్, కౌన్సిలింగ్ ఇచ్చి కొమ్మలపూడిలో పోలీసు పికెట్ ఏర్పాటు చేశారు. ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని, ఎలాంటి ఇబ్బంది వచ్చిన పోలీసులకు ఫోన్ చేయమని ఎస్సై అజయ్‌కుమార్ సూచించడంతో ఇరువర్గ నాయకులు శాంతించారు.

## గ్రామాల్లో మెజార్టీలపైనే చర్చలు

**మనుబోలు, మే 14, ప్రభాతవార్త :** సోమవారం జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలపై గ్రామాల్లో వాడీవేడి చర్చలు నిర్వహిస్తున్నారు. వైకాపా, తెలుగుదేశం పార్టీ పార్టీలకు అన్ని గ్రామాల్లో గట్టి పట్టు ఉంది. సర్వేపల్లి నియోజకవర్గంలో వైకాపా అభ్యర్థి, రాష్ట్ర మంత్రివర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి మంత్రి అయిన తరువాత గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ పనులు చేసి మంచి గ్రూపును ఏర్పాటు చేసుకున్నారు. ఇలాగే మాజీ మంత్రి వర్యులు, తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి అభ్యర్ది సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఓడిపోయినప్పటికి గ్రామాల్లో గట్టి వర్గాన్ని పట్టుకువస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరి అభ్యర్థుల మధ్య సోమవారం జరిగిన ఎన్నికలు 19 పంచాయతీల్లో నువ్వా నేనా అన్నట్లుగా ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో వైకాపాకు ఏ గ్రామంలో ఎన్ని ఓట్లు వస్తాయి, ఎంత మెజార్టీ వస్తుంది, అలాగే తెలుగుదేశం పార్టీకి ఏ గ్రామంలో ఎన్ని ఓట్లు పడ్డాయి, ఈ సారి మెజార్టీ పెరుగుతుందనే అంచనాతో నాయకులు బిజీగా ఉన్నారు. ఎన్నికల్లో భాగా కష్టపడ్డ నాయకులు, కార్యకర్తలు మంగళవారం పూర్తిగా విశ్రాంతి తీసుకున్నారు.

## కోవూరు ఎన్నికలు ప్రశాంతం : 78.07 శాతం పోలింగ్



**కోవూరు, మే 14 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాల్లో చెదురుముదురు సంఘటనలు తప్ప ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ తెలిపారు. స్థానిక ఆర్‌వో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికలతో పోలిస్తే ఈ ఎన్నికల్లో పోలింగ్ పర్సంటేజ్ శాతం పెరిగే అవకాశం ఉందన్నారు. ఇందుకు ప్రధాన కారణం ఓటుపై ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రజలకు స్వీప్ ద్వారా అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించడం, 18 సంవత్సరాలు దాటిన యువత కొత్తగా ఓటరుగా నమోదు కావడం వంటి విషయాల కారణంగా కొంతమేర పోలింగ్ శాతం పెరిగే అవకాశం ఏర్పడిందన్నారు. ప్రశాంత వాతావరణంలో ఈ ఎన్నికలు జరగడం పట్ల ఆయన ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను సకాలంలో అందించేలా తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించి 78.07 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## ప్రజా సేవకురాలు ప్రశాంతి రెడ్డి వెంట మేముంటాం




**విడవలూరు,మే 14,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కోవూరు నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని నియమించడం కోవూరు ప్రజానికానికి అదృష్టమని మంగళవారం విలేకరుల సమావేశంలో మండల కన్వీనర్ చెముకుల శ్రీనివాసులు వెల్లడించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం స్థానిక పార్టీ కార్యాలయంలె ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విడవలూరు మండల నాయకులు,కార్యకర్తలు నడుం బిగించి ప్రశాంతిరెడ్డి గెలుపు కోసం పనిచేశారని అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా విడవలూరు పంచాయతీలో రెండు నుండి మూడు వేలు మెజార్టీతో కచ్చితంగా వస్తుందని ఆయన తెలియజేశారు. ప్రశాంతి రెడ్డి అక్క తమను గుర్తించుకుని ఎమ్మెల్యేగా గెలిచన తర్వాత మండల పార్టీ అధ్యక్షుడిగా కొనసాగించాలని ఆయన కోరారు. టిడిపి పార్టీలో ప్రశాంతి రెడ్డి ఉన్నంతకాలం ఆమెకు ఎల్లవేళల సేవకుడిగా పనిచేస్తానని తెలియజేశారు. ప్రశాంతి రెడ్డి మాట చెప్పితే చేసి చూపిస్తుందే తప్ప మాట తప్పదని ఆయన తెలిపారు. చంద్రబాబు నాయుడు ఒక మహిళను కోవూరు నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా సంతోషకరమైన విషయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# అధిక శాతం పోలింగ్ నమోదు కావడంతో గెలుపు లెక్కలపై నిమగ్నమైన పార్టీ నేతలు

**బిట్రగుంట, మే 14 ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికలలో కావలి నియోజకవర్గానికి సంబంధించి పోలింగ్ శాతం 81.83 నమోదు కావడంతో టిడిపి, వైసిపి నేతలు పోలింగ్ అధిక శాతం ఎవరి వైపు ఓటర్లు మొగ్గుచూపారన్న అంశంపై లెక్కల్లో నిమగ్నమై వున్నారు. పోల్ మేనేజ్‌మెంట్ ద్వారా బూత్‌వారీగా లెక్కలు వేసుకుంటూ తమకే గెలుపు అవకాశాలు వున్నాయని ఇరు పార్టీల నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మండలంలో పలు చోట్ల ఎంపి, ఎమ్మెల్యే ఎన్నికలకు సంబంధించి క్రాస్ ఓటింగ్ కూడా జరిగినట్లు విశ్వసనీయంగా తెలుస్తుంది. ఏదిఏమైనప్పటికీ గెలుపు ధీమా వ్యక్తం చేస్తున్న నేతలు బెట్టింగ్‌లకు సై అంటూ సవాళ్లు విసురుతున్నారు. కానీ ఎన్నికల ఫలితాలు వెలువడేందుకు 20 రోజులు గడువు వుండటంతో అప్పటి వరకు ఉత్కంఠత కొనసాగుతుంది. మండలంలో ఈ సారి జరిగిన ఎన్నికలలో చెదురు మొదరు సంఘటనలు మినహా రాత్రి 6 గంటల సమయంలో క్యూలో వున్న వారందరూ ఓటింగ్‌లో పాల్గొనడం, ఎప్పుడు తీర ప్రాంతంలో పోలింగ్ సందర్భంగా వివాదాలు, ఘర్షణలు జరుగుతుండగా ఈసారి అలాంటివి జరగపోవడంతో అధికార యంత్రాంగం, పోలింగ్ సిబ్బంది ఊపిరిపీల్చుకున్నారు. ఎన్నికల కమిషన్ సమస్యాత్మక పోలింగ్ బూత్‌ల్ని గుర్తించి గత అనుభవాల దృష్ట్యా భద్రత పెంపుచేయడం, అల్లర్లు జరగకుండా పోలింగ్ బూత్ వద్ద 144 సెక్షన్ విధించడంతో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

# ఆరోగ్య సిబ్బంది సలహాలు తీసుకోవాలి

**కోవూరు, మే 14 ప్రభాతవార్త :** ప్రస్తుతం ఈ వేసవి సీజన్‌లో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే రోగులు ఆరోగ్య సిబ్బంది సూచించిన సలహాలు తప్పకతీసుకోవాలని డాక్టర్ నిరంజన్ అన్నారు. కోవూరులోని గ్రామ సచివాలయం-1 పరిధిలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే రోగులు క్రమం తప్పకుండా మందులు తీసుకోవడమే కాకుండా వైద్యులు ఇచ్చే సలహాలు, సూచనలు తప్పక తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా నడక, వ్యాయామం లాంటి వాటిపై ప్రజలు దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.



# డంపింగ్ యార్డ్‌గా ఆయుర్వేద వైద్యశాల

**కోవూరు, మే 14 ప్రభాతవార్త :** కోవూరులోని కొత్తూరు రోడ్డు ప్రాంతంలో గతంలో దశాబ్దాల కాలంగా ప్రజలకు ఆయుర్వేద వైద్యసేవలు అందించిన ఈ వైద్యశాల నేడు డంపింగ్ యార్డ్‌గా మారిపోయింది. ఐదేళ్ల క్రితం ఇక్కడ ఉన్న ఆయుర్వేద వైద్యశాలను స్థానిక కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేశారు. దీంతో ప్రస్తుతం ఈ ఆయుర్వేద వైద్యశాల చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు చెత్త వేసే డంపింగ్ యార్డ్‌గా మారిపోయింది. దీంతోపాటు ఈ ఆయుర్వేద వైద్యశాలలో రాత్రి వేళల్లో అసాంఘిక కార్యక్రమాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ఈ ప్రాంతంలో మరలా నూతన ఆయుర్వేద వైద్యశాల నిర్మించాలని సంబంధిత ఆయుష్ శాఖ అంచనాలు వేసినా, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా ఇంతవరకు అవి కార్యరూపం దాల్చలేదు. ఫలితంగా గతంలో ఎంతో మందికి వైద్యసేవలు అందించిన ఈ ఆయుర్వేద వైద్యశాల ప్రస్తుతం చెత్త వేసే కేంద్రంగా మారిపోయి దారుణంగా తయారైంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ స్పందించి ఈ ఆయుర్వేద వైద్యశాలను తిరిగి ప్రజలకు సేవ చేసే వైద్యశాలగా చూడాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



# కలువాయమ్మ సేవలో మాదాసు దంపతులు

**కలువాయి మే 14 ప్రభాతవార్త :** కలువాయి గ్రామశక్తి స్వరూపిణి శ్రీకలువాయమ్మ అమ్మవారిని మంగళవారం మాదాసు దంపతులు దర్శించుకున్నారు. మాజీ శాసన మండలి సభ్యులు వైసిపి రాష్ట్రనాయకులు మాదాసు గంగాధరం నళినమ్మ మాదాసు యజ్ఞపవన్ అపర్ణా దంపతులు కలువాయమ్మకుఈ సందర్భంగా సారి సమర్పించారు. అదే విధంగా అమ్మవారికి నిర్వహించిన విశేష పూజలలో భాగంగా ఖడ్గమా స్తోత్రం అష్టోత్తర సహస్రనామ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారాలు మాదాసు దంపతులకు తీర్ధ ప్రసాదాలు , అమ్మవారి ఆశీర్వచనాలు అందజేశారు. ఈసందర్భంగా గ్రామశక్తి కలువాయమ్మ అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకోడం జరిగిందని, ప్రజలందరిని గ్రామ దేవతలు పాడిపంటలతో సశ్యశ్యామలంగా ఉండాలని వారికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అమ్మవారికి పూజలు నిర్వహించామని మాదాసు దంపతులు తెలిపారు. అనంతరం బజారు వీధిలో నూతనంగా ప్రారంభమైన రామమందిరం నందు స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. కలువాయి గ్రామానికి వచ్చిన మాదాసు కుటుంబీకులను గ్రామంలో వారి శ్రేయోభిలాషులు పెద్దఎత్తున కలిసి వారిని ఆప్యాయంగా పలకించారు.

